
కనిగిరి: కేక్ కట్ చేసి చేస్తున్న దద్దాల, నాయకులు


కనిగిరిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దద్దాల


హెచ్ఎంపాడులో కేక్ కట్ చేస్తున్న పార్టీ మండల కన్వీనర్ యక్కంటి, నాయకులు


సీఎస్‌పురంలో కేక్ కోస్తున్న పార్టీ అధ్యక్షుడు, నాయకులు

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

● మాజీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన సేవలకు జేజేలు పలికిన జనం

సింగరాయకొండ: పేదల పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జగనన్న, భారతమ్మ ఇద్దరూ సీతారాముల్లా కలకాలం కలిసి ఉండాలని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్‌లో శనివారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో ఆయన మాట్లాడారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా జగనన్న పేదలకు సంక్షేమ పథకాలు అందించాడని కొనియాడారు. రైతులకు రైతు భరోసా, విద్యార్థులకు అమ్మ ఒడి, మహిళలకు వైఎస్సార్ ఆసరా, చేయూత వంటి పథకాలతో పాటు ప్రతి ఒక్కరికీ ఏదో ఒక పథకం అందించిన ఘనుడు జగనన్న అని ప్రశంసించారు. ప్రతి ఒక్కరికీ బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేశారన్నారు. ప్రజలను మోసం చేయకూడదనే ఉద్దేశంతో సాధ్యమైన హామీలనే జగనన్న ఇచ్చాడన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీ వారు మాయమాటలు చెప్పారని.. అమ్మ ఒడి ప్రతి పిల్లాడికి ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కప్పదాటు వైఖరి అవలంబిస్తున్నారని మండిపడ్డారు. తమను ప్రతిపక్షంలో కూర్చొబెట్టినప్పటికీ బాధ లేదని.. తమకు పదవులు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమమే ముఖ్యమన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా ఇవ్వకపోతే ఆందోళన చేస్తామని, విద్యుత్ చార్జీలు పెంచితే ధర్నాలు చేస్తామని ప్రజల పక్షాన పోరాటాలు చేయటమే తమ లక్ష్యమని వివరించారు.

సూపర్ సిక్స్ ఎక్కడ?

ఎన్నికలప్పుడు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పి ఇప్పుడేమో భయమేస్తుందని చెబుతున్నారని మాజీ మంత్రి సురేష్ విమర్శించారు. జగనన్నను మరల ముఖ్యమంత్రిని చేసుకునేవరకు విశ్రమించవద్దని పోరాటాలు చేద్దామని పిలుపు ఇచ్చారు. జగనన్న పుట్టినరోజు కేక్ కట్ చేసి పేదలకు పంచిపెట్టారు. అనంతరాం ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆర్థిక సహకారంతో అందించిన చీరలను డాక్టర్ సురేష్ పేద మహిళలకు స్వయంగా పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. అంతకుముందు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ వైద్య విభాగం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్, మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, మసనం వెంకట్రావు, షేక్ లియాఖత్, యన్నాబత్తిన చిన్నా, షేక్ కరీం, సోమిశెట్టి సురేష్,రాాపూరి ప్రభావతి, యనమల మాధవి, పాకనాటి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ గోళ్లమూడి అశోక్ రెడ్డి, బల్లెల ప్రభాకరరెడ్డి, మాదాల శంకర్, చొప్పర వెంకన్న, చుక్కా కిరణ్‌కుమార్, పఠాన్ రియాజ్, షేక్ అల్లాభక్షు, గాదంశెట్టి గుప్తా, హనుమంతరావు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్లా, బుజ్జమ్మ, వాయిల పున్నయ్య, కాళహస్తి వెంకారెడ్డి, పురిణి దేవారెడ్డి పాల్గొన్నారు.

మాట తప్పని.. మడమ తిప్పనే నేత జగనన్న

టంగుటూరు: మాట తప్పని.. మడమ తిప్పనే నేత జగనన్నని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌తో కలిసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగనన్న జన్మదిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం చెవిరెడ్డి భాస్కరరెడ్డి తన నిధులతో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే కొణిజేడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఈదా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారీ అన్నదానం కార్యక్రమం చేశారు. అలాగే అనాథలకు, వృద్ధులకు, మానసిక వికలాంగులకు యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ నిధులతో భోజనం, మంచి నీరు పంపిణీ చేశారు.

చింతపల్లి హరిబాబు, బొట్ల రామారావు, మల్లవరపు రాఘవరెడ్డి, పుట్టా వెంకట్రావు, మల్లవరపు కోటిరెడ్డి, వల్లంరెడ్డి రమణారెడ్డి, దుగ్గిరాల పేర్రాజు, తన్నీరు వీరనారాయణ, ననగర కోటి, ఈదా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని పలు గ్రామాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ కదిరి భాస్కర్, ఇనుకొల్లు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. మండలంలోని గంగపాలెం 52 కిలోల కేక్ కట్ చేసి, పులిహోర పంపిణీ చేశారు. స్థానిక సచివాలయం వద్ద చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఐ. సుబ్బారెడ్డి, ఐ. శ్రీనివాస రెడ్డి, ఐ. మాదిరెడ్డి, ఎ. కోటేశ్వరరావు, బీవీ భాస్కర్ రెడ్డి, పి. వెంకటేశ్వర రెడ్డి, సీహెచ్ గోవర్ధన్ రెడ్డి, బి. మణికంఠ, వి. వెంకటేశ్వర రెడ్డి, ఎ. కోటిరెడ్డి, వి. శ్రీనివాసరెడ్డి, ఏ. సుబ్బారెడ్డి, బి. రమణారెడ్డి, బి. వెంకటేశ్వరరెడ్డి, కె. ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: పెదవెంకన్నపాలెం గ్రామంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన జెండా దిమ్మెను వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, నవులూరి ప్రసాద్, పొన్నగంటి పాపయ్య, పిల్లిపోగు జీవన్‌కుమార్, పిల్లిపోగు చిన్నమోషే, జాన్, ఏసేబు, దుద్దుగుంట మల్లికార్జున, మన్నెం చినవెంకటేశ్వర్లు, అనుమోలు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అలాగే పొన్నలూరులో 600 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, కాటా మాధవరావు, కంచర్ల రవణయ్య, గొల్లపూడి రవణయ్య, మన్నెం చినవెంకటేశ్వర్లు, గడ్డం మాల్యాద్రి, కాటూరి రంగయ్య, నవులూరి ప్రసాద్ , ముత్తంగి మహేష్, మెండా శ్రీరాములు, గౌడపేరు విజయ్, దరిమడుగు కొండలరావు, పెరుగు కోటేశ్వరరావు, దగ్గుపాటి శ్రీను, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, కర్నా మస్తాన్‌రెడ్డి, వెన్నపూస శ్రీనివాసులురెడ్డి, దాసరి రవి, మాదాల శ్రీను పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): మండల కేంద్రమైన సీఎస్‌పురంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి కేక్ కోసి పంచిపెట్టారు. అనంతరం వైద్యశాలల్లో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కోవిలంపాడులో మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మిత్తిరాల గురవయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షుడు మేకల బాలు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బొల్లా చిరంజీవి, మన్నేపల్లి పెద్దన్న, రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్‌బాషా, బాలయ్య, అంబాల శేఖర్‌రెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, యనమల నాగరాజు, బత్తుల దేవరాజ్, యం.కొండయ్య, సంగిశెట్టి వాసు, రమేష్, నామాలురెడ్డి, చల్లా రాఘవులు, అద్దంకి రమణయ్య పాల్గొన్నారు.

బెంగళూరులో..

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం సీఎస్‌పురం మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు ముత్యాల భారతీనారాయణ రెడ్డి, భూమి రెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కోసి పంచిపెట్టారు. రమణారెడ్డి, జి.రమణారెడ్డి, పి.వెంకటరెడ్డి, సన్నపురెడ్డి శివారెడ్డి, పి.నాగిరెడ్డి, డబుల్‌రెడ్డి, పి.రామిరెడ్డి, వడా లక్ష్మిరెడ్డి, జి.వెంకట్రామి రెడ్డి, బ్రహ్మారెడ్డి, యం.తిరుమల రెడ్డి, మల్లికార్జునరెడ్డి, జూజుల తిరిపాలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండల కేంద్రంలో మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల వైఎస్సార్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహం వద్ద ముందుగా విగ్రహానికి పూలమాలేసి నివాలుర్పించారు. అనంతరం జగన్ మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆయన పుట్టిన రోజు కేక్ కట్ చేశారు. కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేశపోగు గురుప్రసాద్, ఎంపీటీసీలు తానిగుండాల తిరుపతరెడ్డి, ఎస్. నారాయణస్వామి, సర్పంచ్ కత్తి రాజారావు, మహిళా సంఘం అధ్యక్షురాలు కస్తాల బేబి, కస్తాల బాలజీ, రుద్రపాటి రాజు, నాయకులు బంకా నరిసింహులు, ఏరువ వెంకటరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మౌలాలీ,దేవయ్య, వెంకటకాశయ్య, మునలయ్య, ఆలా శివ, కాటంరాజు, కోటపాటి మోహన్‌రెడ్డి, జీవన్ తదితరులున్నారు.

పీసీపల్లి: మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వాడవాడల ఘనంగా నిర్వహించారు. నేరేడుపల్లి, శంకరాపురం, పెదయిర్లపాడు, పీసీపల్లిలో కేక్ కట్ చేసి మిఠాయిలు, పంచుకొని పండ్లు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ గోపవరపు బొర్రా రెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కార్యక్రమంలో ఓకే రెడ్డి, పోలు జయరాం రెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, ఉండాల వెంగల్ రెడ్డి, బొమ్మ అంజిరెడ్డి, పులి వెంకటేశ్వర రెడ్డి, ఎర్రం రెడ్డి మోహన్ రెడ్డి, మూల రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ బాబు, నడిగట్టు వెంకటరెడ్డి, పిచ్చిరెడ్డి, నాగిరెడ్డి, బాలయ్య, నాగేశ్వరావు, మేకల మాల్యాద్రి యాదవ్, సుదర్శనం, పరిమి వెంకటరావు, లింగాలది నరసింహారెడ్డి, మడతల బాలగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

పెద చెర్లోపల్లి మండల పరిధిలోని వెంగళాయపల్లి ఎస్సీ కాలనీలో మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శీలం సుదర్శనం, యేరువ నరసింహం, బొమ్ము అంజిరెడ్డి, లింగాలదిన్నే నరసింహా రెడ్డి పాల్గొన్నారు. పెద ఇర్లపాడు గ్రామ పంచాయతీలో అత్యాల మోషే, అద్దంకి ఆనందరావు, అద్దంకి వేలాంగణి, అరిగిల శాంసన్, గుంటూరి నరసింహం, ఏలియా పాల్గొన్నారు. మురుగమ్మ గ్రామంలో సర్పంచ్ నల్ల గంగుల సుబ్బరత్తమ్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. శ్రీనివాస్ యాదవ్ కొండారెడ్డి లెక్కల మాల్యాద్రి రమణారెడ్డి పాల్గొన్నారు.

పామూరు: పేదల పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కోసి పంచిపెట్టారు. అనంతరం వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సెంట్రింగ్ చాంద్ బాషా, వైస్ ఎంపీపీ ఏసురత్నం, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, షేక్ గయాజ్, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, షేక్ అబ్దుల్, శ్రీరాం శ్రీను, గాయకవాడ సుహాసిని, యం.గోవర్ధన రాధాకృష్ణ, పిరికిటి వెంకటనారాయణ, పైడాల వెంకటరెడ్డి, తుపాకుల అంజి, ఇర్రి వినోద్, సీహెచ్.రమణయ్య, వి.గురుస్వామి, కె.రామసుబ్బా రెడ్డి, యం.బాలక్రిష్ణ, బరా షరీఫ్, ఈనాడు హాజీ, రసూల్‌ఖాన్, కె.మాలకొండయ్య, డి.జనార్ధన్ రెడ్డి, కె.రమణారెడ్డి, చెనికల వెంగళరావు, ఇల్లూరి కొండమ్మ, పి.మల్లికార్జునరెడ్డి, యు.ఆదినారాయణ, బీవీ రెడ్డి, ఆర్.సత్యం రెడ్డి, సైకం నారాయణ, యు.క్రిష్ణారెడ్డి, అద్రా చిన్న, బెజవాడ సురుష్, యం.బాలసిద్దయ్య, రంగా రెడ్డి, జి.వెంకట నారాయణరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కొండపి: వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం భారీ సంఖ్యలో పేదలకు చీరల పంపిణీ చేపట్టారు. జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, శేఖర్ రెడ్డి, హరినారాయణ, చిన్నబ్బి, కొర్నేలు తదితర నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కొండపిలో కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. పార్లమెంట్ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, కొండపి ఇన్‌చార్జి సురేష్ ఆధ్వర్యంలో బొక్కిసం సుబ్బారావు, బొక్కిసం ఉపేంద్ర చౌదరి సమక్షంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నేతివారిపాలెం నాయకుడు దివి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కోటరాజు, శేఖర్ రెడ్డి, ఆరికట్ల హరినారాయణ, పరిటాల శేషయ్య, కోటపాటి చంద్ర, వై. వసంత్, కొర్నెలు, నారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు. నేతివారిపాలెంలో దివి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు. మిట్టపాలెంలో వైస్ సర్పంచ్ మండవ మాలకొండయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జండా చెట్టు సెంటర్లో బీసీ నాయకుడు వై. వసంత్ ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు.మండలంలోని గుర్రప్పడియ గ్రామంలో పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. అనంతరం గ్రామ ప్రజలకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ అరుణ వెంకటాద్రి రెడ్డి, సర్పంచ్ ఆళ్ల సుజాత శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

సింగరాయకొండ: స్థానిక ప్రశాంతి థియేటర్ సమీపంలో శనివారం సాయంత్రం వైఎస్సార్ సీపీ సీనియర్ యూత్ నాయకుడు షేక్ కరీం ఆధ్వర్యంలో జగనన్న పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ సుల్తాన్ పాల్గొని కేక్ కట్ చేసి పంచిపెట్టారు. తన్నీరు రామకృష్ణ, సురేష్, పాలూరి శ్రీనివాసులరెడ్డి, తన్నీరు వినోద్, షేక్ అల్లాఉద్దీన్, షేక్ నౌషాద్, రహీం, అల్లాభక్షు, అల్లా, చొప్పర వెంకన్న, సునీల్, మహమ్మద్ బాషా, జిలాని, అబ్దుల్లా, నాగేశ్వరరావు, ప్రసాద్, ఫిరోజ్, గౌస్, మా బాషా పాల్గొన్నారు.

కనిగిరి రూరల్ (హనుమంతునిపాడు): మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కనిగిరిలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో దద్దాలనారాయణ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన జన్మదిన కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. డాక్టర్ దద్దాల నారాయణ ఆధ్వర్యంలో 4000 మంది పేదలకు చీరలు.. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో కనిగిరి జెడ్పీటీసీ మడతలకస్తూరెడ్డితో పాటు 200 మంది రక్తదానం చేశారు.

దద్దాలనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో 10 వేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిసి కట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

మధ్యాహ్నం హాజరైన చెవిరెడ్డి

కనిగిరిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సమన్వయ కర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రజలకు అందించిన పథకాలు అమలు, అభివృద్ధి ప్రజలకు చెప్పాలన్నారు. మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రానికి సీఎం కావడం ఖాయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ పార్టీ నాయకులు కనిగిరి జెడ్పీటీసీ సభ్యులు మడత కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహ్మద్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశరావు, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతరెడ్డి, మాజీ జిల్లా డీసీసీ చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సరిత, సాల్మన్ రాజు, పామూరు మండలం ఎంపీపీ లక్ష్మి, హుసేన్ రెడ్డి, జెడ్పీటీసీ నియోజకవర్గ ఆరు మండలాల కన్వీనర్లు, హనుమంతునిపాడు యక్కంటి శ్రీనివాసులరెడ్డి, పీసీపల్లి బొర్రారెడ్డి, కనిగిరి వర్గ నాయకులు మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఎస్సీ సెల్ గురుప్రసాదు, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు మదుసుదన్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, పులి శాంతి, తమ్మినేని సుజాత, గాంధ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, ఎస్సీ సెల్ కె.రత్నం, ఆరు మండాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీలు, సర్పంచ్‌లు, గృహసారథులు, మాజీ ఎంపీపీలు, సర్పంచ్‌లు కనిగిరి జెడ్పీటీసీ మడతల కస్తూరెడ్డి, చైర్మన్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశరావు, పీసీపల్లి జెడ్పీటీసీ సభ్యులు ఓకే రెడ్డి, వెలిగండ్ల జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతరెడ్డి, సీఎస్ పురం జెడ్పీటీసీ సభ్యులు భువనగిరి వెంకటయ్య, పాముురు ఎంపీపీ గంగసాని లక్ష్మి పాల్గొన్నారు.

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి మండలంలోని సాధువారిపాలెంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బత్తిన మనోహర్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు కనపర్తి శేషారెడ్డి, దగ్గుమాటి శ్రీనివాసరావు, పిన్నిక శ్రీనివాసరావు, దుంపా అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.


టంగుటూరులో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, పార్టీ కొండపి ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్


సింగరాయకొండ: జగనన్న పుట్టినరోజు వేడుకల్లో మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్


కొండపి: కేక్ కట్ చేస్తున్న బొక్కిసం సుబ్బారావు, ఉపేంద్ర చౌదరి


పొన్నలూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కె. అగ్రహారంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


సింగరాయకొండ: కేక్ కట్ చేస్తున్న షేక్ సుల్తాన్


పామూరులో కేకను కోస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల పార్టీ నాయకులు


పీసీ పల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


సీఎస్‌పురంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


బెంగళూరులో కేక్ కోస్తున్న పార్టీ అధ్యక్షుడు, నాయకులు


సాధువారిపాలెంలో జగనన్న పుట్టినరోజు వేడుకలు..


కొణిజేడులో అన్నదానం చేస్తున్న మాజీ ఎంపీటీసీ ఈదా వెంకటరెడ్డి


కొండపి: కేక్ కట్ చేస్తున్న కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, గొట్టిపాటి మురళి


మర్రిపూడిలో చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ భాస్కర్, సుబ్బారెడ్డి


పెదవెంకన్నపాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్లు

పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించండి

టంగుటూరు: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ ఎ. తమీం అన్సారియా అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం టంగుటూరు మండలం కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించి, కార్మికులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొలుత టంగుటూరు మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం రోడ్డు, అనంతరం రైల్వే గేట్ రోడ్డు, అంబేడ్కర్ నగర్‌లో పర్యటించి ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి సురారెడ్డిపాలెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. సూరారెడ్డిపాలెం ఎస్సీ కాలనీ వాసులు.. వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని తాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డీపీఓ వెంకట నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, ఎమ్మార్వో ఆంజనేయులు, ఎంపీడీఓ దేవసేన కుమారి, సర్పంచ్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


టంగుటూరులో కార్యక్రమాలు పరిశీలిస్తున్న కలెక్టర్

ఎట్టకేలకు తొలగించారు

సాక్షి ఎఫెక్ట్..

కొండపి: మండలంలోని కొండపి పెద్ద కళ్లగుంట గ్రామాల మధ్య కొండపి చెరువు సమీపంలోని రోడ్డుపై వ్యర్థాలను ఎట్టకేలకు పంచాయతీ అధికారులు శనివారం తొలగించారు. 'ప్రత్యేకాధికారుల పాలనలో పట్టించుకొనేదు ఎవరు' అన్న శీర్షికన గతవారం సాక్షిలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఆ ప్రదేశంలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఆ రహదారిలో ప్రయాణించే వాహనదారులు, వాకర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


జేసీబీ సహాయంతో చెత్తను తొలగింపజేస్తున్న పంచాయతీ సెక్రటరీ అంకయ్య